
# అమ్మా, నీకు దండమే!

జాతశ్రీ

కిట్టమ్మని మొహం మీద వంద మాటలను, వెయ్యిరీతుల తిట్టు కిమ్మనదు, కమ్మనదు గాని కుక్కమీదనో, పందిమీదనో, పందిరిగుంజమీదనో పెట్టి సూటిపోటి మాటలు ఏమరుపాటునైనా సరే, ఎవరయినా సరే, అన్నారో....



"ఈ కుక్కసావ, ఎన్నిమాట్లు సీ కొట్టినా, మళ్లీ సిగ్గొదిలి ఈ బజార్నొస్తది. సీ,సీ... ఎదవజన్మ, దీని మొహానికి సింగారం గూడ, ఏయ్... సీ,సీ... ఛ... ఫో..." కిట్టమ్మ వీధిన పోతున్నప్పుడు ఆమెను చూసో, చూడకో ఆ వడ్డెరగూడెపోళ్లు ఆడేగాని, మగే గానీ నోరు జారారో... ఇహ చూడండీ....

కిట్టమ్మ పోతున్నపని వదిలేసి, కొరకొర జూస్తూ, జుట్టు లాగి ముడేసి, నడుం చుట్టూ కొంగు తిప్పి, బొడ్లో దోపుతూ, చుట్టుపక్కల గుడిసెల్లోని పిల్లలు జడిసి, జ్వరాన పడేలా గద్దర గొంతుతో... "ఏ బాడుకావే నను సీ కొట్టేది? ఎవితే సిగ్గొదిలింది? ఎవరు పత్తిత్తో కులానికి తెల్వదానె బోసిడికె! ఎవరు సింగారిచ్చుకునేది, ఎవురెక్కడ చెంగొదిలేది జెనాలకి తెల్వదానె లవిఁడి ముండ! మీ జోలి కొచ్చినా, పాలికొచ్చిన్నా... నన్నెందుకు పీక్కుతింటరే... మీ గుడిసెల్ల పీనిగెల్ల..." ఆమె ఆగే ముచ్చటే లేదు. నోరు నొప్పెట్టి, తనంత తాను తగ్గాలే తప్ప ఎవరాపినా... ఆ ఆగమన్నోళ్లనీ లంకించుకొని కొత్త పురాణం ఎత్తాల్సిందే! అవతలివాళ్లు తప్పయిందని చెంపలేసుకునో, చేతులు పట్టుకునో వేడుకుంటే తప్ప, బరిలో నిల్చిన కోడిపుంజులా- చావో, బతుకో అన్నట్టు కిట్టమ్మ అంత కచ్చమనిషి! కంతిరి మనిషి!!

చాటుమాటు గుసగుసలూ, ఎత్తిపొడుపులూ, మూతి విరుపులూ, ఓరగంట వంకర చూపులూ పసిగట్టిందో... ఆమె పడిగెత్తిన పామే! ససేమిరా నచ్చను గాక నచ్చదు.

ఈ నచ్చని తనం ఆమెకు పుట్టకనుంచే ఉన్నదేం కాదు.

మూడేళ్లకు ముందు తన పదహారేళ్ల పెద్దబిడ్డ కంకరమిల్లు సాయిలు మాటలకు బోల్తాపడి, వాని పాలయినప్పుడు కూడా కిట్టమ్మ తలదించుకునే ఉంది. వాడు- బిడ్డని బెజవాడ బ్రోకరోళ్లకు అమ్మేసి, ఎవడితోనో లేచిపోయిందని బుకాయించినప్పుడూ...'మన బంగారం మంచిది కానప్పుడు ....' ధోరణిలో ఖర్మగా సరిపెట్టుకుని, కడుపులో తల పెట్టుకుని కుమిలిపోయిందే తప్ప, ఎవర్నీ పల్లెత్తు మాటన్నదీ లేదు. వీధికెక్కి వీరంగాలాడిందీ లేదు.

ఆ దిగులులోంచి తేరుకుంటూ, మిగిలిన ఇద్దరు పిల్లల్నీ కళ్లల్లో పెట్టుకుని కాపాడుకొంటూ వస్తున్న తరుణంలో ఆనాటి వరకూ తోడూ నీడగా నిలిచిన మగడు - మొగిలి ఊరి రాజకీయాలకు బలపశువై పోయాక ఆమె తట్టుకోలేకపోయింది.

అయినా పిరికితనంతో నీరుగారి, పురుగు మందులో, కరెంటుషాకులో అనుకోకుండా... బతుకులోని పసరుగానీ, కసరుగానీ బతికుంటేనే గదా తెలిసేది అనుకొని అడ్డంకుల్ని తొలగించుకుంటూ, బిడ్డల్ని చూసుకుంటూ... మగదిక్కు కరువైనా బెదిరిపోకుండా బతికేందుకే- ఆమె నచ్చని తనాన్నీ, కచ్చతనాన్నీ అలవర్చుకుంది తప్ప నిజానికి కిట్టమ్మ చాలా చాలా సాధారణ స్త్రీ!

పల్లెతనం, పనితనం మూర్తీభవించిన కష్టజీవి! కంకరపనో, మట్టిపనో, మరో పనో.... వొల్లయితే దాచుకోదు. కంకరగొట్టే సుత్తె పట్టినా, బండలుకొట్టే గన్ను ఎత్తినా, ఆ గన్ను చిన్నబోవలసిందే తప్ప, గసవచ్చేదాకా మొహం మీద చెమట కాళ్ల మీదుగా జారి భూమిలో ఇంకుతున్నా చేస్తున్న పని ఆపను గాక ఆపదు.

మగడు- మొగిలి ఉన్న రోజుల్లో ... అతను గడ్డపలుగుకు పార తగిలించుకొని ముందు నడుస్తుంటే, ఆ వెనక తట్టలో నీళ్ల పిడతా, అంబలి కుండా, పచ్చడి చట్టి కుదురుగా పెట్టుకొని, చుట్టగుడ్డతో సహా నెత్తినుంచుకొని మగనితో పాటు నడిచిందే, నిలిచిందే, వొళ్లుంచిందే!

ఆ మగడు తాగి తందనాలాడితే భరించిందే! తంతే తిండి మానేసి శోకాలు తీసిందే!

తాగిన వేళ తప్ప మిగతా సమయాల్లో మొగిలి నోటిలో నాలుకలేనివాడు.

కిట్టమ్మ గీసిన గీటుదాటి ఎరగడు. చెప్పిన పని చేయకమానలేదు. తోటివాళ్లు 'పయిట చాటు పోరడు' అని వెక్కిరించినా ఉలుకూ పలుకూ లేకుండా తన గాడిన తను నడిచినవాడు.

అతనిలో కిట్టమ్మకు నచ్చనిదీ, నలుగురూ మెచ్చనిదీ - తాగితే మొగిలి మనిషి కాడు. తాగనప్పుడు ఎంత మెతకో, తాగితే అంత మొరటు.

అలాటి మొగిలి - ఓ రాత్రివేళ తాగి, వీధిలో వెర్రి మొర్రి వీరాంగాలు వేసీ వేసీ సాయి దప్పి వీధిలో పడిపోయిన వేళలో- ఆ ఊరి చైతన్య రహిత (?) రాజకీయం- తమ రాజకీయ అవసరం కోసం- ఓ వర్గ రాజకీయనాయకుని కుత్తుక అత్యవసరంగా తెగనరకాల్సిన తప్పనిసరి ఆవేశంలో... ఆ పని నిర్భీతిగా చేసేసి, ఆ రక్తాన్ని నిర్దయగా సాయదప్పి పడి ఉన్న మొగిలిపై పులిమి తప్పుకుంది.

సాక్ష్యాలు బలంగా రూపొందించబడ్డాయి.

హత్యా రాజకీయానికెంత ఖర్చయిందోగాని, మొగిలికి జీవితఖైదు పడింది.

నోటిలో నాలుక లేదనిపించుకునే మొగిలి, తన అమాయకత్వాన్ని కోర్టుకు నప్పేలా చెప్పుకోలేకపోయినా- భార్యకిట్టమ్మతో చెప్పుకొని భోరున ఏడ్చాడు.

కిట్టమ్మకి ఏడుపు రాలేదు. పిల్లలు బెంబేలెత్తుతారని రాలేదో, మరెందుకో గాని, ఏడ్పుకు మారు కళ్లలోకి ఎర్రని జీరలొచ్చాయి!

" ఏవఁయా... మనిద్దరి బిడ్డల్ని కంటికి రెప్పలా కాపాడ్త. నువ్ బేఫికర్‌గుండు" జైలుకెళ్లే మొగిలి చేతిలో ఖర్చుల కోసం ఓ వందనోటు పెడుతూ ధైర్యం చెప్పింది కిట్టమ్మ.

మొగిలికదే ధైర్యం! కిట్టమ్మ లేకుండా తను బతగలడో, లేదోగాని తను లేకుండా ఆమె బతకగలదని పిచ్చి నమ్మకం.

ఆ నమ్మకం వమ్మయిపోకుండా ఉండేందుకే ఆమెకా నోటి దురుసుతనం. తన కొడుకూ, కూతురూ పక్షులై పోకుండా ఉండేందుకే 'తరతరాల మగాడి భావనల్ని తలదన్నేలా... తలెత్తుకు బతుకుతూంది. మొగుడు లేనందున కిట్టమ్మ బరితెగించిందని నలుగురూ లోలోన గొణుక్కుంటారు గాని, నిజానికామె ఆ బాపతేం గాదు.

కిట్టమ్మ పెద్ద బిడ్డని కొట్టేసుకోగా, మిగిలిన కొడుకు- నాగేశం, కూతురు- కనకం.


నాగేశానికి పదిహేనేళ్లకు ఓ యేడు అటో ఇటో ఉండొచ్చు. పదేళ్ల వయసులో తమ గుడిసె పక్కనే ఉన్న ప్రభుత్వ పాఠశాలలో మూడో, నాలుగో తరగతి చదివేరోజుల్లో- చదవనందుకు 'సార్' కొట్టాడని చదువే మానేసి, ఓ రెండేళ్లు రెడ్డి హోటల్లో కప్పులు కడిగి, మరో రెండేళ్లు సోడా సాయిబు దగ్గర సీసాలు కడిగి, ప్రస్తుతం గీ యేడాదిగా కుల వృత్తిలో జొరబడ్డాడు. పెద్ద పనిమంతుడేం కాదు గాని, తిరుగుబోతు మంకెపోరడు మాత్రం కాదు. తల్లిని అంటిపెట్టుకొని ఉంటాడు. రోజుకు ఒకటీ రెండు గుటఖాలకోసం తప్ప తల్లినేవిధంగానూ యిబ్బంది పెట్టడు. "ఆటిని తినకురా పోరగా, నోటికి పుండొస్తందట" అని తల్లి అంటుందిగాని, నాగేశం చెవుల్లో సీసం కుక్కుకుంటాడు. వాణ్ణి చూస్తుంటే కిట్టమ్మకి భర్త గుర్తొస్తాడు. అతని అమాయకత్వమూ గుర్తొస్తుంది. ఆ వెనువెంటనే మొగిలి వంటికి రక్తం పులిమిన మహానుభావులూ గుర్తొస్తారు. ఆమె పళ్లు కరకరలాడతాయి. అదును కోసం కాపేసిన బెబ్బులిలా ఆమె గుండెల్లో కాస్త అలజడి.

నాగేశం కంటే కనకం రెండేళ్లు పెద్దది. కాస్త పెద్దవంటి మనిషి. "కిట్టమా.... నీది, నీ బిడ్డదీ ఒకటే పోలిక, ముందు నుంచి చూస్తే అక్కసెల్లెళ్లలాగ, ఎన



## నిద్రలేపుతావా?

ఒక హోటల్‌కొచ్చి రూం కావాలని అడిగాడు ఆనందరావు.
రూంలు ఖాళీలేవని చెప్పాడు మేనేజర్. రూం కోసం పదేపదే బతిమాలాడాడు ఆనందరావు.
"సరే, ఒక గదిలో పోలీస్ ఇన్‌స్పెక్టరున్నాడు. ఆ గదిలోకి వెళ్లి గుట్టుచప్పుడు కాకుండా పడుకో. ప్రస్తుతం ఆ పోలీసాయన గురకపెడుతున్నాడు. తెల్లవారు జాము 4 గంటలకు నిన్ను నిద్రలేపుతాను. ఆ ఇన్‌స్పెక్టర్ లేవకముందే వెళ్లిపో గొడవుండదు" అని చెప్పాడు మేనేజర్.
ఆనందంగా వెళ్లి ఇన్‌స్పెక్టర్ రూములో పడుకున్నాడు. నాలుగు గంటలకు మేనేజర్ నిద్రలేపాడు.
ఆనందరావు కంగారుకంగారుగా లేచి ఇన్‌స్పెక్టర్ యూనిఫాం వేసుకుని వెళ్లిపోయాడు.
దారిపొడుగునా జనం నమస్కారాలు చేస్తుంటే తికమకపడి ఒక చోట అద్దంలో చూసుకొని షాక్ తిన్నాడు. నేరుగా హోటల్ మేనేజర్ దగ్గరికెళ్లి "నీకు బుద్ధుందా? నన్ను నిద్రలేపమంటే, ఆ ఇన్‌స్పెక్టర్ని లేపుతావా" అని నిలదీసాడు ఆనందరావు.



## కామెడీ అంటే ఇష్టం

నటించడానికి అవకాశమొచ్చింది కదా అని, ఏదో ఒక పాత్రతో అడ్జస్టయిపోవడం నాకిష్టం లేదు. స్క్రిప్ట్‌లో బలం లేకుంటే నేను నటించను. అసలు నాకు కామెడీ అంటే ఇష్టం. కాని స్క్రిప్ట్‌లెక్కడున్నాయి'' అంటోంది ప్రీతిజింటా. బాలీవుడ్‌లో టాప్ ర్యాంక్ హీరోయిన్‌గా కొనసాగుతున్న ప్రీతి ఇటీవలనే షారూక్‌తో కలిసి ప్రపంచవ్యాప్తంగా ప్రోగ్రామ్స్‌లో పాల్గొంది. ''నాకు బతకడానికి కావల్సినంత డబ్బుంది. సొంతంగా విమానాలు కొనుక్కోవాలనే దురాశ నాకు లేదు. మరి వచ్చిన ప్రతి సినిమాను ఒప్పుకోవాల్సిన అవసరం నాకేంటి? అందుకే సంవత్సరానికి ఒక సినిమాకు మించి నటించకూడదనుకున్నాను'' అంటోంది ప్రీతి. సో... దీపముండగానే ఇల్లు చక్కదిద్దుకునే ఉద్దేశం ప్రీతికి లేనట్టుంది.

కనుంచి జూస్తే కవలపిల్లల్లాగ అనిపిస్తరు'' అని ఇరుగుపొరుగమ్మలు అంటారు. కిట్టమ్మ మనసు ఆనందంతో రెపరెపలాడుతుంది. పెదవుల మీద చిన్న చిరునవ్వులాంటి అరనవ్వు కదిలాడుతుంది. మనసార నవ్వుకుందామనుకుంటుండగానే, ''కిట్టమ్మా, జర జాగర్త. నీ బిడ్డ నీ అంతయింది. పెళ్లీడునుంది. దిష్టి కళ్లలో పడిందో... పెద్దపోరి సావెంతయిద్ది'' పొగడ్త వెనుక ధ్వనించే హెచ్చరిక మనసున బుడగేస్తుంది. దానితో ఆమె నిలువెల్లా కంపిస్తూ కదిలిపోతూంది. పెద్దపిల్ల కళ్లలో కదిలాడుతుంది. ఆమె లోలోనే కుమిలిపోతుంది. ఒకటీ రెండు రోజులు అంబలి సయించదు. కటిక నీళ్లతోనే గడిపేస్తుంది. ఆ సమయంలో భర్త- మొగిలి కూడా మదిలో చేరితే, ఇహ ఆమె ఏడుపు- ఆకాశగంగే! కష్టాల్ని దాటుకొంటూ, కన్నీళ్లను దాచుకుంటూ వస్తున్న ఆమె- భీరువులా మారి- గుండెలవిసేలా గొంతు చించుక ఏడుస్తూ, కటిక నేలపై దొర్లుతూ, మట్టి పిడికడబట్టి నెత్తిన గుమ్మరించుకుంటూ... చుట్టుప్రక్కల జనం గుమికూడేలా, గుమికూడిన జనం గుండెలు కదిలేలా... ఆమె ఆయాసమొచ్చి ఆగాలే తప్ప ఎవరాపినా ఆగదు. ఆగే దుఃఖం కాదది. అణిచిపెట్టుకొన్న దుఃఖం, మాగీ మాగీ, కాగిన దుఃఖం ఒకరు తుడిచేదీ కాదు, తీర్చేది కాదు.

కిట్టమ్మదీ, కనకానిదీ పోలిక ఒకటేగాని, మనసు మాత్రం ఒకటి కాదు. కిట్టమ్మ 'కో' అంటే కనకం కనీసం 'క' అని కూడా అనదు. మరోటేదైనా అంటూంది. ఆమెకు బిడ్డ వరస చూస్తుంటే కంపర మెత్తి పోతూంది. పెద్దబిడ్డలా ఎక్కడేమయిపోతుందోనని గుబులెత్తిపోతుంది. చిన్నదీ పెద్దపోరి సావంతయితే నేనే రోట్లో తలెట్టుకోను మగడా? అని ఎవరి కంట పడని వేళల్లో తనలో తనే తనివితీరా ఏడ్చి ఉదయాన్నే కొత్త ఊపిరితో వీధిలోకి వస్తూంది. పనిలోకి వెళుతుంది.

ఆమె ఆరాటమంతా మగని నమ్మకాన్ని వమ్ము చేయకూడదని మాత్రమే. ''బేఫికరుగుండ'మని చెప్పిన మాట నిలుపుకోవాలనే తప్ప మరో ఆశ ఆమెకు లేదు.

ఆ ఆశనుబట్టి కిట్టమ్మ కనకం విషయంలో కాస్త కఠినంగానే ఉంటుంది. వరసయినోళ్లతో, ముఖ్యంగా వయసుగుత్తెలతో కనకం గుసగుసలాడటం జూస్తే ఆమె ''కయ్ం''మంటూంది. మార్మికంగా బతకడం గానీ, మాట్లాడుకోవడం గానీ ఆమెకు నప్పదు.

ఇట్లా మాటలు బెట్టే పెద్దపోర్ని మాయజేసిన్రు. మా బతుకులు పలసన జేసిన్రు. ఇక దీనెమ్మటి బడ్డారే ముదనష్టపు ముండల్లారా... పోకిరిపత్తిత్తుల్లార...''అంటూ నోరు తెరుస్తూంది. అంతే ... ఇహ ఆ చుట్టు పక్కల పడుచుపిల్లలే కనిపించరు.

కనకానికా దృశ్యం అవమానంగా ఉంటుంది. తల్లి- తననూ, అక్కనూ ఒకే రీతిన చూడటం బాధగా ఉంటూంది. దాంతో తల్లిని లోలో తిట్టుకుంటూ అన్నం మానేసి అలిగిన రోజులెన్నెన్నో!

అక్కనెవరో తప్పుడు దారికి నెట్టి చెడగొట్టారని అమ్మ అనుకుంటూంది గాని, నిజానికి అక్కపోకడంతా తనకు తెలుసు. తనంత తానుగా సాయిలు వెంట నడిచిందే తప్ప మరొకరి ఊతంతో వరస తప్పిందేం కాదు. సాయిలు అక్కకోసం రైక పీటి తనతో పంపినప్పుడు అక్క నవ్వుతూ దాచుకొని ''అమ్మతో చెప్పకు'' అన్నప్పుడే తనకు అనుమానమేసింది. అక్క వాసన సబ్బులూ, పౌడరు డబ్బీలు తెచ్చుకొని, పూటకు నాలుగయిదుసార్లు సబ్బులతో మొహం రుద్ది, పౌడర్ల మీద పౌడర్లు రాసుకుంటూ ''నా యిష్టం'' అన్నప్పుడే తనకు పూర్తిగా తెలిసిపోయింది. అయ్య,అమ్మలకి తలొంపులు తెచ్చే అలాటి వెధవపనులు తను ప్రాణం పోయినా చేయకూడదని ఆనాడే నిర్ణయించుకుంది.

అయినా అమ్మ తనను అనుమానంగా చూడటం, ఒక మాటా ముచ్చటా, సోకూ సరదా లేకుండా బతుకు బందిఖానాలా చేసేసినందువల్ల ఆమె చాలాచాలా అసౌకర్యానికీ, అసహనానికీ గురౌతుంది. ఆమె మనసు నెమ్మది తప్పుతూంది.

కిట్టమ్మకూ నెమ్మదేం లేదు. మనసు ముళ్లపొదలో చిక్కొన్న పాతగుడ్డలా ఉంది. పెద్దాని గాడిన చిన్నదీ పడితే తాను బతకడం దండగనీ, కొడుకు తిరుగుబోతు రౌడీ పోరడయితే తాను ఉరేసుకోవడం తప్పవేరే దారేదీ లేదనే భయంతో ముఖ్యంగా మగని కిచ్చిన మాట గుర్తొచ్చి ఆమె అయిన్దానికీ కాన్దానికీ తత్తరపడుతూంది.

కనకానికి పెళ్లి జేస్తే ఓ పనై పోతుందని అనుకుంటుంది గాని, తండ్రి జైలు పాలయినందుకో, పెద్దది దేశాల పాలయినందుకో సంబంధాలు రావడం లేదని ఇరుగవ్వ, పొరుగవ్వలతో అంటే ''కిట్టమ్మా, పెద్దాన్ని జెపుతున్న ఓ సిటం పొరజూడు. బిడ్డలున్న తల్లికి నోరుంటే చెల్లదు. అల్లుడు కావాలనుకుంటే కాస్త నోరు కప్పెట్టుకో... పోరగాళ్లు అప్పనంగా దొరికే రోజులుగావే తల్లా... వద్దామనుకున్నోడూ- నీ నోటికి దడ్సి ఎనకపట్టున ఉరుకుతుండు. నువ్ కూసింత తగ్గుంటే మా సంబందాలొత్తయి. నీ పిల్లకేం తక్కువ. సిలకం బొట్టులా ఉంటది'' అన్నారు.

పలు పలు విధాల నాలుగైదు రోజులు ఆలోచనలు సాగేక కిట్టమ్మ ఓ నిర్ణయానికి వచ్చింది.

కులపెద్ద అంకయ్య దగ్గరకెళ్లి ''నా సిన్నపోరికో పోరడ్ని సూడరాద పెద్దమన్సీ'' అంది.

''బిడ్డకి మనవు జేత్తావే పొల్లా'' అన్నాడు ముక్కాలి పీట మీద కూచొని. సొంగ చుట్ట పొగ

వదుల్తూన్న అంకయ్య.

''సెయ్యక తప్పుద్దాయ్య, గంతకు తగ్గ బొంత. ఎవుడ్నో వొకడ్ని ముడెయ్యకుంటే లోకం ఉమ్మేత్తది గద'' అంది కిట్టమ్మ.

ఉగాదప్పుడు సెప్పవైతివే... అప్పట్లో రెండు మూడు సంబందాలు తగిల్నాయ్. నీకు సెపుదావం నుకొనీ సెప్పలే!''

''అయ్యో పెద్దమన్సీ... ప్చ్, ప్చ్...''

''అంతే గద మళ్లీ. నీ మతెరక్కుండ... తూల్తవో, లేదో.. మొగిలి గాడు సుతలేడాయే. గబుక్కున నే మాట తూలితే ఎనక్కిపోటం కుదర్దు గద''అన్నాడు అంకయ్య.

''ఎట్టనన్న వొద్దునేయ్ పెద్దమన్సీ. నీ కస్టం కాదన. ఒకెయ్యి రూపాయిలిస్త.''

''ఎయి కాదుగాని మూడేలు జూడు, పిలగాడి తరుపోళ్ల తలూపాలంటే... నీకు తెలవన్దేవుంది? కాత్తె జల్సా జెయ్యాల. తాగినప్పుడే మాట తూలి, మనువుదాక నడుత్తదెవారం'' అన్నాడు అంకయ్య.

''వామ్మో! మూడేలా?... ఒంటరిదాన్ని గద, అంత డబ్బేడదేను?''

''రోజులట్టు సచ్చినయే పొల్లా, కాదంటే సెప్పు మనూరి కుంటి మంగడ్ని మాట్లాడిపెడత. వాడైతే పుక్కేనికొస్తడు.''

''థు... ఆ నా బట్ట అటీటు గానోడు గాదూ?''

''మరెట్టనే, కుండల బువ్వ కుండల్నే ఉండాల, పోరడు దుడ్డులా ఉండాలంటే కుదుర్తదా?''

''సర్లే... శెరలో శెర, అట్టనే కానియ్, అయ్యలేని బిడ్డ. నీ మనవరాలనుకో... కలిగినోడు గాకున్నా కనికరం ఉన్నోడ్ని జూడు. తాగుబోతు పోరడయితే వొద్దు. నా మగడి సావెతయిద్ది'' అంది కిట్టమ్మ.

''రెండు రోజుల్ల పైసలు పట్రా. నాలుగూర్లు తిరగందే పనిగాదు.''

కిట్టమ్మ తలూపుతూ, వంగి అంకయ్య పాదాలు తాకి దండంపెట్టి వీధిలోకి వచ్చింది.

లేత చీకటి అలుముకుంటోంది.

కిట్టమ్మ నాలుగయిదు గుడిసెలు దాటి నడిచిందో లేదో... లంగా చెంగుల్ని మోకాళ్లదాకా ఎత్తి, పిరికిడ బట్టి, పరిగెత్తుకొస్తూ కనకం- తల్లిని చూసి టక్కున ఆగి ''అమ్మా'' అంటూ వాటేసుకొని భోరున ఏడ్చేసింది.

కిట్టమ్మ బిత్తరబోయింది. తత్తరపడింది. గుండెలు దడదడమన్నాయి. కంగారుగా చూస్తూ ''ఏంది పోరీ, ఏవఁయింది. ఆఁ... ఏమాయే?'' అంది.

కనకం ఆయాసంతో రొప్పుతూంది. రొప్పుతూనే వెక్కిళ్లుపోతుంది. వళ్లంతా చెమట. కళ్లలో బెదురు. కాళ్లలో వణుకు. నోరిప్పలేనంత గుండెదడ!

ఏవయిందే పోరీ, ఆఁ... సెప్పవే పొల్లా...'' కిట్టమ్మ భయంగా చూస్తూ, బిడ్డ భయం పోగొట్టడానికి ఆమె వీపు నిమురుతూ అంది.

నెమ్మది మీద తేరుకొని ''ఆ తాశీలుగారి కొడుకు, శంకరం... మరే...'' కనకానికి దుఃఖం మళ్లీ ఉబుకింది.

''ఆ .... తాశీలు కొడుకు... ఎవుడు, ఆ గేడికాళ్లోడా... ఏవఁన్నడు.''

కనకం తలూపుతూ, ''గుడెసెల కొచ్చి సెయిపట్టుకులాగిండు. వదిలిచ్చుకోని, ఉరికచ్చిన'' అంది.

''బాడుకావ్ గాడు, ఆడు మనింటికెందుకచ్చిండు.''

''పునాదులు తవ్వటానికి రమ్మని సెప్పటానికట. నిన్నడిగిండు. అమ్మలేదు. కాత్తాగి రాపో, అని గుడిసెల కెళ్తంటే, ఎనకంగొచ్చి సెయ్యి...'' కనకం ఆగింది.

''ఆ నాబట్ట సంగతి సెపుతాను. ఉన్నడా ఆడు?'' అంటూ పరుగులాటి నడకతో కిట్టమ్మ గుడిసెదాపుకొస్తుంటే, గుడిసె పక్కనే ఉన్న పాఠశాల ప్రహరీగోడ దూకుతూ శంకరం.

''అగ్గో.... పోతాండు, ఆయనాయనే...'' నాలు గడుగులు వెనకగా వస్తున్న కనకం అంది.

''ఆగర, పోరగ...'' అంటూ పరుగులా నాలు గంగలేసి, కిట్టమ్మ శంకరం చొక్కాపట్టుక వెనక్కిలాగింది.

''ఏందేందేంది?'' బింకంగా చూస్తూ బెదురు గొడ్డులా అన్నాడు శంకరం.

''ఏందా, నీ కెరకలేదుర, తలమాసినోడ, నా గుడిసెల దూర్నావురా?...'' అంటూ ఎడాపెడా చెంపలు వాయిస్తూ ''ఇప్పుడు పట్రా, దాని సెయ్యి... దమ్ముంటే పట్రా... ఆడదంటే అంత సులక నేంద్రా'' అంటూ పెడీల్న కడుపులో గుద్దింది.

ఊహించని దెబ్బకు వెల్లికిలా పడ్డాడు శంకరం.

కర్రకోసం అటీటు వెదికే కిట్టమ్మని చూసి శంకరం భయంతో దిగ్గున లేచి, వీధిన బడి పరుగో... పరుగో..!

''థు, ఎదవ... కిట్టమ్మ బిడ్డనే సెయిలాగినవంటే... ఒరేయ్, నువ్ మామూలోడివిగాదురో... ఇట్టెన్ని కొంపల్ల నిప్పు పెట్టినవో... మళ్లా యీ వంకల్ల కనబడ్డవో...'' పరుగెత్తే శంకరాన్ని చూస్తూ అని, కనకం చేయి పట్టుకొని గుడిసెలో కెళ్లింది కిట్టమ్మ.

''నాగేశిగాడేడిపోరీ....''

''ఏవోఁ, యాడబోయిండో'' అంది కనకం.

''ఈడో మాదర్‌ఛోద్ .. ఇంటి పట్టునుండడు. ఛత్... ఈ మగజాతే అంత'' అంటూ చెంబునిండా నీళ్లు తెచ్చుకొని వాకిట్లో కూచొని తాగి పురాణం మొదలేసింది.

కనకానికి సిగ్గుగా ఉంది. అంతా తికమకగా ఉంది. తల్లి తననే తిడుతుందో, ఆ శంకరాన్నే తిడుతుందో... తెలవడం లేదు. చుట్టు పక్కల ఎవరూ దరిదాపుల్లో లేరు. జనం కునుకు తీసేవేళయినా నా తల్లింకా కదలకుండా శాపాలు పెడుతూనే ఉంది.

''ఓమ్మ, గటక సల్లార్తంది. నీ కొలుపింకాపవే!'' అంది కనకం.

* * *

ఆదివారం-

కంకరపని వాళ్లందరూ ఆరు రోజుల శ్రమ ఫలితాన్ని అందుకనే రోజు. పని ఉండదు. ఇంటి పట్టునున్న కిట్టమ్మ, బిడ్డకు తలంటి వీధిలో ఎండకు నిలబెట్టి తలచిక్కు తీస్తూంది.

నాగేశంతో పాటు తిరిగే పిల్లోడొకడు పరిగెత్తుకొచ్చాడు.

''ఏంద్రా, పోరగా... ఉరికస్తున్నవ్?'' కిట్టమ్మ అంది నింపాదిగా.


''అవ్వో, నాగేశన్నని పోలీసోళ్లు టేశనుకాడికి గుంజకపోయిన్రు'' అని అదే పరుగుతో వెనక్కి తిరిగాడు.

కిట్టమ్మ గుండెలు గుభేల్‌మన్నాయి. చేతిలోని చెక్కదువ్వెన పడేస్తూ, ''వామ్మో... కొడుకో...'' అని అరుస్తూ, తలబాదుకుంటూ పరుగుతీసింది. ఆ వెనుక జుట్టు ముడేసుకొని కనకమూ పరిగెత్తింది.

పోలీస్‌స్టేషన్ వేపచెట్టు నీడలో చాలామంది గుమికూడి వున్నారు. కిట్టమ్మ వారి దాపుగా చేరి, ''దొరా, కాల్మొక్త... నా కొడుకు, కొడుకు...'' అంది దీనంగా.

ఎవరూ విన్పించుకోలేదు. ఏదో మాట్లాడుకొంటున్నారు. కిట్టమ్మ అటు దిరిగింది. ఇటు దిరిగింది. స్టేషన్‌లోకి వెళ్లడానికి ఆమెకు ధైర్యం చాలడం లేదు. సెంట్రీకేసి చూస్తూ కాలుగాలిన పిల్లిలా... తారాడుతుంది.

''ఏయ్, కిట్టీ... రాఘవన్న పిలుస్తాండు'' వెనక



నుంచి విన్పించి అటు దిరిగింది. ఆమె కళ్లు భగ్గుమన్నాయి. దూరంగా టీ కొట్టు దగ్గర కుర్చీలో రాఘవరావు కూచున్నాడు. అతని చుట్టూ ఐదారుగురు అనుచరులు నిలుచున్నారు.

ఆమె అంతరాంతరాల్లోనే ఉడికిపోయింది. తన మగనిపై అన్యాయంగా నిందేసి, జైలు పాలు చేసిన ముగ్గురిలో రాఘవరావు ఒకడు.

రాఘవరావు గురించి ఆ ఊళ్లో రకరకాలుగా విన్పిస్తాయి. 'రౌడి' అని కొందరు, 'రాజకీయ చతురుడ'ని ఇంకొందరు, 'పైరవీల బాబ'ని మరికొందరు, 'రంకులోడ'ని అనేవాళ్లూ ఉన్నారు. చాలామంది అనుకోవడంతో సరిపెట్టుకోరు. పక్కవారితో, ఎదుటివారితో అంటుంటారు. అంతటితో ఆగుతారాంటే... ఊహు... అతని పేరు విన్పిస్తే ఉమ్మేసేవాళ్లూ, ఉడికిపోయే వాళ్లూ, ఊగిపోయేవాళ్లూ ఉంటారు. వెరసి- రాఘవరావంటే తెలియని వాడు ఆ ఊరికి కొత్తవాడైనా కావాలి. చెవిటివాడైనా కావాలి.

రాఘవరావు తన బతుకులోకి చూసుకోడు. ఇతరుల బతుకుల్లో వేలుపెట్టి, వేలకి వేలు సంపాయిస్తుంటాడు. అతని నైపుణ్యాలు ఎదుటివాళ్లను బాధపెట్టడానికో, బాధలు ఉన్నవాళ్లను పిండేయడానికో తప్ప వేరేందునా చెలామణించవు. విలువలు అనే పదంతో అతనికి నామమాత్రపు పరిచయం కూడా లేదు.

కిట్టమ్మ కేసి చేయి ఊపాడు రాఘవరావు. తనకిప్పుడు ముందుగా తన కొడుకు కావాలి. ఆమె- తన అంతరాల్లోని ఆవేశాన్ని, కళ్లలోని క్రౌర్యాన్నీ దాచుకుంటూ దగ్గరగా వెళ్లింది.

''ఏం కిట్టమ్మా, మీవోడు స్టేషన్‌లో ఉన్నాడుగదా! భయపడకు. నే విడిపిస్తాలే... అసలేమయింది?'' అన్నాడు రాఘవరావు నవ్వు కళ్లతో చూస్తూ.

''నాకేం తెల్వదు. ఆ పోరగాడెవుడో సెపితే ఉరికచ్చిన'' అంది కిట్టమ్మ.

''శానా కథుందిలే.... పోలీసోళ్లు గద... అనుమానాలెక్కువ. నీకెందుకు. రెండు మూడు గంటల్లో నీ కొడుకు నీ ఇంట్లో ఉంటడు. సరేనా?'' అన్నాడు రాఘవరావు.

నమ్మనట్టుగా చూసింది కిట్టమ్మ.

''నాకు తెలుసు, నమ్మవులే గాని... రెండు గంటల్ల నీ కొడుకుని నీ కప్పగిస్తా...'' అంటూ కుర్చీలోంచి లేచి, నలుగురికీ కాస్త దూరంగా వెళుతూ, ''ఇటురా, కిట్టమ్మా...'' అన్నాడు.

ప్రవాహంలో కొట్టుకుపోయేవానికి గడ్డిపోచ దొరికినా వదలడు. కిట్టమ్మకు లోలో భగ్గుమంటూంది గాని, కొడుకు తీపి నోరు నొక్కేసింది. వెన్నంటి వెళ్లింది.

అతనేం చెప్పాడో గాని, కిట్టమ్మ తలూపుతూ ''ముందుగాల నా కొడుకుని నా సేతిల పెట్టు. టేసన్ల కేసు కొట్టేయించు. అప్పుడు...'' అంది నెమ్మదిగా.

రాఘవరావు ''రయిట్, ఇగ నువ్వింటికిపో, గంటల్లో తీసుకొస్త, నువ్ మాట తప్పకూడదు మరి'' అన్నాడు.

కిట్టమ్మ బిడ్డతో సహా యింటికొచ్చింది. తల్లి మౌనాన్ని భరించలేక కనకం '' ఏందమ్మా, మూగిదాన్లా!... ఆయనేం సెప్పిండు, ఎంతడిగిండు?'' అంది అమాయకంగా.

కిట్టమ్మ బిడ్డకేసి చూసింది. ఆమె కళ్లలో నీటి గుండం. రెండు చేతులతో బిడ్డను తడుముతూ... ఆమె దుఃఖం ఆగడం లేదు. చెంపల మీదుగా జారే కన్నీటిని తుడుచుకోవడం మానేసి బిడ్డనే తదేకంగా చూస్తూ లోలోనే కుమిలిపోసాగింది.

ఏడిస్తే ఒరిగేదేమీ లేదని తెలిసినా, మనుషులు ఏడవకుండా ఉండలేరు.

బాధితులకీ, పీడితులకీ పెద్దదిక్కు ఏడుపే! ఆ ఏడుపే కరువైతే మనుషుల గుండెలు బరువెక్కి బతుకు వక్కలైపోతుందనిపించి, తమ గుండెల్ని తేలిక చేసుకునేందుకు మనుషులు ఏడుపును అలవాటు చేసుకున్నారేమో!.... ఏమో!!...

మాట నిలుపుకున్నాడు రాఘవరావు. తనన్నట్టే నాగేశాన్ని తీసుకొచ్చి కిట్టమ్మ కప్పగిస్తూ ''నా కిచ్చిన మాట నువ్వూ నిలుపుకోవాలి మరి. రాత్రికి వస్త. రెడీగా వుంచు''అని కిట్టమ్మ కేసి కాకుండా కనకం కేసి కోరగా, కోరికగా చూస్తూ వెళ్లిపోయాడు.

***

చీకటి చిక్కనయింది.

పగలంతా సాగిన ఆలోచనల్లో, ఒక నిర్ణయానికొచ్చిన కిట్టమ్మ, మొదట భయపడినా మొండి ధైర్యంతో తల చిక్కులు తీసుకొని చక్కగా జడేసుకొంది. అటకమీదున్న ట్రంకుపెట్టెలోంచి బిడ్డ దాపుడుకోక తీసి కట్టుకుంది. పిల్లలిద్దరూ మంచి నిద్రలో ఉన్నారు. చుట్టూ గుడిసెల్లో ఉన్న దీపాలు మలిగాయి. వీధిలో కుక్కలు సరసాలాడుతున్నాయి.

తడిక దగ్గరగా వేసి, చీకటిలో నిల్చొని చుట్టూ చూసింది. ఏ అలికిడీ లేదు. కిట్టమ్మ నెమ్మదిగా పాఠశాల ప్రహరీగోడ ఎక్కిదిగింది. పాఠశాల వరండాలో చీకటి మాటున దాగిన రాఘవరావు, చిన్నగా దగ్గి, తన ఉనికిని చాటాడు.

కిట్టమ్మ గుండెల్లో అపరిమిత భయం. జీవితంలో ఆలోచనకైనా రాని పని. ఆమె ధైర్యాన్ని కూడదీసుకుంటూ నెమ్మదిగా వరండాలోకి వచ్చింది. చీకటిలో ఎవరూ ఎవరికీ స్పష్టంగా కనిపించడం లేదు.

''రావే, కనకం... నీ కోసం ఎన్నాళ్లనుంచో చూస్తున్నా.'' కిట్టమ్మ దగ్గరగా వస్తూ అన్నాడు రాఘవరావు.

అతని శ్వాస కిట్టమ్మ మొహానికి తగులుతూంది. ఆమె మనసులో ఒక సాంఘిక దురన్యాయానికి పతనమైపోయిన పెద్దబిడ్డా, ఒక రాజకీయ దురాగతానికి బలైపోయిన భర్తా కదిలాడారు.

''కనకమా, నా కనకమా....'' రాఘవరావు కిట్టమ్మ భుజం మీద చెయ్యేశాడు. వంటి మీద జెర్రి పాకినట్టనిపించి, ఆ చేతిని దులిపేసిందామె.

''బయంగున్నాదే కనకం. నేనున్న. నిన్నొదల. నువ్ నా సొంతమే'' అంటూ రాఘవరావు కిట్టమ్మను దగ్గరగా తీసుకుంటుంటే....

కిట్టమ్మ కళ్లు గట్టిగా మూసికొని, ధైర్యాన్నంతా కూడదీసుకొని రాఘవరావు పురుషాంగాలపై కుడి మోకాలితో బలంగా- మరీ బలంగా తన్నింది.

ఊహించని దెబ్బకు, అదీ- పురుషుని ఆయువు పట్టయిన అంగాలపై తగిలిన దెబ్బకు రాఘవరావు 'అమ్మా' అంటూ మెలిదిరిగిపోయాడు. బాధ నసాళానికంటుతున్నా గొంతు చించుకు అరవలేక పోతున్నాడు. మెలికలు తిరిగిపోతున్న అతని పురుషాంగాలపై కిట్టమ్మ కసిదీరా, కసపిసా తొక్కుతూ....

కిట్టమ్మ ఆగడం లేదు.

ఆగితే, అవకాశం యిస్తే- పురుషుడు తరతరాల తన అహంకార భావజాలాన్ని నెమరేసుకుంటూ విజృంభిస్తాడు.


కిట్టమ్మ తగ్గడం లేదు, జాలి చూపడం లేదు.

తగ్గితే, జాలి చూపితే- మగాడు బెబ్బులై పంజావిసిరి, మానంతోపాటు, ప్రాణమూ తీస్తాడు!!

రాఘవరావు స్పృహ తప్పేదాకా తన దాడిని ఆపలేదు. తప్పేక, కిట్టమ్మ బుసకొడుతున్న పాములా గసపెడుతూ, జడముడేసుకుంటూ ''ఎవరితో, ఏమని చెప్పుకుంటావో చెప్పుకోరా...'' అంటూ ప్రహరీ గోడ దాటి తన గుడిసెలోకి చేరింది.

పాపం! పురుషుడు... బలహీనుడు!
ఎవరితో, ఏమని చెప్పుకోలేడు?... అసలెలా??
చెప్పుకుంటే తన 'పురుషాధిక్యత' ఏం గాను?
బాప్‌రే... నలుగురూ నవ్విపోరూ?!

★



## ఇస్త్రీ

ఒకాయన రెండు చెవులకీ కట్లుకట్టుకుని ఆఫీస్‌కొచ్చాడు. ఏమైందని అందరూ అడిగారు.

''నిన్న బట్టలు ఇస్త్రీ చేస్తుంటే ఫోన్ రింగయింది. చేతిలో వున్నది ఫోనే అనుకుని ఇస్త్రీపెట్టెతో హలో అన్నాను.''

''మరి రెండో చెవికి?''

''డాక్టర్‌కి ఫోన్ చేశాను. ఇస్త్రీపెట్టెతోనే''